# మంచు చిరుతలు.. తేలిన 'తొలి' లెక్కలు



పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

### దేశంలో చిరుత పులుల స్థితి - 2022

- ఇది 5వ చిరుత పులుల లెక్కింపు
- దీన్ని 2024, ఫిబ్రవరి 29న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, న్యూఢిల్లీలో విడుదల చేశారు.
- ఈ లెక్కింపును NTCA, WII లు పులుల జనాభా ఉన్న రాష్ట్ర అటవీ శాఖల సహకారంతో చేశారు.
- ఈ చిరుత పులుల లెక్కింపు దేశంలో ప్రతీ 4 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది.
- ఈ లెక్కింపు ''పులి, ఇతర మాంసాహారుల ఆహారం, నాటి నివాసాల పర్యవేక్షణ'' లో భాగంగా చేశారు. [Monitoring of Tiger, Co-Predators Prey and thier Habitat]
- దేశంలో చిరుత పులులు - 13,874 [వ్యాప్తి - 12,616 -15,132]
- 2018 లెక్కల ప్రకారం - 12,852 [వ్యాప్తి - 12,172 - 13,535]
- హిమాలయాలు, పులుల ఆవాసాలు లేని దేశంలోని పాక్షిక శుష్క ప్రాంతాల్లో లెక్కింపు జరగలేదు
- మధ్య భారతదేశంలో చిరుతల జనాభా స్థిరంగా లేదా కొంచెం పెరిగింది.
  **(2018లో 8071 ఉండగా 2022లో 8820కు పెరిగింది)**
- శివాలిక్ కొండలు, గంగా మైదానాలతో చిరుతల సంఖ్య తగ్గింది.
  **(2018లో 1253 ఉండగా 2022లో 1109కు తగ్గింది)**
- దేశమంతటా 2018, 2022 రెండింటిలో నమూనా చేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తే సంవత్సరానికి 1.08శాతం వృద్ధి రేటు ఉంది.
- శివాలిక్ కొండలు, గంగా మైదానాల్లో సంవత్సరానికి - 3.4శాతం క్షీణత ఉంది.
- ఎక్కువ వృద్ధి రేటు మధ్య భారతం, తూర్పు కనుమలు (1.5 శాతం)

**చిరుత పులులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు**

1. మధ్యప్రదేశ్ - (3907) (2018లో 3412)
2. మహారాష్ట్ర - (1985) (2018లో 1690)
3. కర్ణాటక - (1879) (2018లో 1783)
4. తమిళనాడు - (1070) (2018లో 868)

- చిరుత పులులు ఎక్కువగా ఉన్న పులుల సంరక్షణ కేంద్రాలు
  1. నాగార్జున సాగర్ శ్రీశైలం (ఆంధ్రప్రదేశ్) (360)
  2. పన్నా పులుల సంరక్షణ కేంద్రం (మధ్యప్రదేశ్) (317)
  3. సాత్పూరా పులుల సంరక్షణ కేంద్రం (మధ్యప్రదేశ్) (256)
- ఈ లెక్కింపు 4 ప్రధాన పులుల సంరక్షణ ప్రాంతాల్లోని 20 రాష్ట్రాల్లో జరిగింది.
- ఈ లెక్కింపు మాంసాహార సంకేతాలు, వేట సమృద్ధి అంచనా వేయడానికి 6,41,449 కి.మీ.ల మేర పాదాల సర్వే జరిగింది.
- కెమెరా ట్రాప్‌లను 32,803 ప్రదేశాల్లో ఉంచారు.
- మొత్తం ఫొటోలు తీసినవి 4,70,81,881
- చిరుతల ఫొటోలు 85,488
- ఆంధ్రప్రదేశ్‌లో చిరుతపులులు - 569 (2018లో 492)
- తెలంగాణలో - 297 (2018లో 334)
- మధ్య భారతదేశం + తూర్పు కనుమలు = 3596 - శివాలిక్ కొండలు, గంగా మైదానాలు - 1109
- పశ్చిమ కనుమలు - 8820
- ఈశాన్య రాష్ట్రాలు - 349 (బ్రహ్మపుత్ర వరద మైదానాలు)
- సున్నా (0) చిరుతలు ఉన్న రాష్ట్రాలు - మిజోరాం, నాగాలాండ్
- ఇండియన్ లియోపార్డ్ శాస్త్రీయ నామం - పాంథారా పార్డస్ పుస్కా

### ఈ లెక్కింపు 3 దశల్లో జరిగింది

- దశ 1 - M-STrIPES మొబైల్ అప్లికేషన్ ఉపయోగించి డేటా సేకరణ [Monitoring System for Tigers : Intensive Protection and Ecological Status]
- దశ 2 - ఆవాస లక్షణాలు, మానవ ప్రభావాల ఆధారంగా చిరుత పులి ఆక్యుపెన్సీ, సమృద్ధిని మోడల్ చేయడానికి రిమోట్‌గా గ్రహించిన, ద్వితీయ డేటాను ఉపయోగించడం.
- దశ 3 - కెమెరాలతో సేకరించిన డేటాని ధ్రువీకరించడం (CaTRAT యాప్‌ని ఉపయోగిస్తారు)

**Tiger Reserves**

- Total - 55
- 54 = వీరాంగన దుర్గావతి (మధ్యప్రదేశ్) - 2023
- 55 = ధోల్‌పూర్ - కారాలి (రాజస్థాన్) - 2023

### భారతదేశంలో మంచు చిరుతల సంఖ్య

- దేశంలో మంచు చిరుతపులుల సంఖ్యను లెక్కించడం ఇదే తొలిసారి.
- ఈ నివేదికను 2024, జనవరి 30న విడుదల చేశారు.
- ఈ లెక్కింపు 2019లో మొదలై 4 ఏళ్లు కొనసాగింది. ఎందుకంటే మంచు చిరుత పులులు అంతుచిక్కకుండా మంచు పర్వతాలపైన నివసించడం వల్ల లెక్కింపు కష్టంతో కూడుకున్న పని.
- ఈ గణన ప్రకారం దేశంలో మొత్తం మంచు చిరుతల సంఖ్య - 718

**ఈ మొత్తం మంచు చిరుతలు 6 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రమే నివసిస్తున్నాయి. అవి -**

| | |
|---|---|
| 1. లఢక్ | 477 |
| 2. ఉత్తరాఖండ్ | 124 |
| 3. హిమాచల్ ప్రదేశ్ | 51 |
| 4. అరుణాచల్ ప్రదేశ్ | 36 |
| 5. సిక్కిం | 21 |
| 6. జమ్మూ కశ్మీర్ | 9 |

- 2023 డిసెంబర్ 30 నుంచి కర్గిస్థాన్ దేశం మంచు చిరుతను తన జాతీయ చిహ్నంగా ప్రకటించింది.
- ఈ భారతదేశ మంచు చిరుతల సంఖ్య ప్రపంచంలో 10 శాతం నుంచి 15 శాతం వరకు ఉంది.
- ఈ గణన కోసం 1971 ప్రాంతాల్లో కెమెరా/కెమెరా ట్రాప్‌లు ఉపయోగించి 13,450 కి.మీ.ల ప్రాంతంలో సర్వే చేశారు. వాటి పేడ, జుట్టు, ఇతర శరీర అవయవాల ద్వారా లెక్కించారు.
- ఈ గణన కోసం డెహ్రాడూన్‌లోని వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖలోని స్వతంత్ర సంస్థ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించారు.
- ఈ గణనలో పాల్గొన్న సంస్థలు - వరల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ ఇన్ ఇండియా, నేచర్ కన్జర్వేషన్ ఫౌండేషన్ (మైసూరు), వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఈ సర్వేను Snow Leopard Population Assessment In India (SPAI) అని అంటారు.

### IBCA
### International Big Cat Alliance

- దీన్ని 'ప్రాజెక్ట్ టైగర్' 50వ వార్షికోత్సవం సందర్భంగా 2023, ఏప్రిల్ 9న ప్రారంభించారు.
- దీని ద్వారా 7 రకాల పులుల జాతులను సంరక్షించనున్నారు.
  1. పులి 2. సింహం
  3. మంచు చిరుత పులి 4. చిరుత పులి
  5. జాగ్వార్ 6. ప్యూమా
  7. ఛీతా

(ఈ ఏడు రకాల్లో భారత్‌లో పులి, సింహం, చిరుతపులి, ఛీతా, మంచు చిరుతలు ఉంటాయి)

- IBCA ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన తేదీ - 2024, ఫిబ్రవరి 29
- ఇది పులుల సంరక్షణ కోసం భారతదేశం కేంద్రంగా ఏర్పాటవుతున్న అంతర్జాతీయ కూటమి.
- దీన్ని 2023-24 నుంచి 2027-28 వరకూ అంటే 5 ఏళ్ల పాటు రూ.150 కోట్లు ఏకకాలిక బడ్జెట్ కేటాయింపుతో అమలు చేయనున్నారు.
- IBCA అనేది 96 దేశాల, సంస్థల కూటమి.
- ఇందులో పైన చెప్పిన 7 పులుల జాతులు కనిపించే దేశాలు, వాటి సంరక్షణలో ఆసక్తి ఉన్న ఇతర దేశాలు, వాటి పరిరక్షణకు పనిచేస్తున్న శాస్త్రీయ సంస్థలు ఉంటాయి.
- దీనికి అదనంగా వ్యాపార సమూహాలు, కార్పొరేట్ కంపెనీలతో ఒక నెట్‌వర్క్‌ను స్థాపించి, కేంద్రీకృత పద్ధతిలో సహకారాన్ని పెంచడానికి ఇది ఒక ఉమ్మడి వేదికగా తీసుకురావచ్చు.
- ఈ పులుల సంరక్షణను కొనసాగించడంతో పరస్పర ప్రయోజనాల కోసం ఆయా దేశాల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించడం IBCA లక్ష్యం.
- IBCA పాలన యంత్రాంగంలో సభ్యుల అసెంబ్లీ (అసెంబ్లీ ఆఫ్ మెంబర్స్) నిర్వహణ కమిటీ (స్టాండింగ్ కమిటీ) సచివాలయం (సెక్రటేరియట్)లు ఉంటాయి.
- దీని ప్రధాన కార్యాలయం భారతదేశంలో ఉంటుంది.
- IBCA 'ఫ్రేమ్‌వర్క్ ఆఫ్ అగ్రిమెంట్' ను (శాసనం) ప్రధానంగా అంతర్జాతీయ సౌరకూటమి (ISA) నమూనా ఆధారంగా రూపొందించగా, దీన్ని అంతర్జాతీయ స్టీరింగ్ కమిటీ ఖరారు చేస్తుంది.
- IBCAకి పూర్తిస్థాయి డైరక్టర్ జనరల్ నియమింపబడే వరకూ, MoEFCC సచివాలయం తాత్కాలిక అధిపతిగా DGను నియమిస్తుంది.
- మంత్రివర్గం స్థాయిలో, IBCA అసెంబ్లీకి MoEFCC అధ్యక్షుడు సారథ్యం వహిస్తారు.
- MoEFCC: Ministry of Environment, Forest and Climatic Change
- నిధులను ద్వైపాక్షిక, బహుపాక్షిక సంస్థల ద్వారా వచ్చే నిధులు, ఇతర అర్హత సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, దాత సంస్థలు నుంచి సమీకరిస్తారు.

**1. దేశంలో 2022లో పులుల స్థితిపై చేసిన లెక్కలు ఎన్నోవి?**
1) 4 2) 5
3) 3 4) 6

**2. స్టేటస్ ఆఫ్ టైగర్స్-2022 ప్రకారం దేశంలో పులుల సంఖ్య?**
1) 3,167 2) 2,967
3) 3,617 4) 2,697

**3. కింది వాక్యాలను పరిశీలించి సరైన వాక్యాన్ని గుర్తించండి.**
ఎ. దేశంలో పులుల జనాభా లెక్కింపు ప్రతి నాలుగేళ్లకోసారి నిర్వహిస్తారు
బి. మొదటి లెక్కలు 2006లో జరిగాయి
సి. గ్లోబల్ టైగర్స్ డేను జూలై 29న పాటిస్తారు
డి. ప్రపంచంలో తొలి తెల్లపులుల సంరక్షణ కేంద్రం 2016లో మధ్యప్రదేశ్‌లో ప్రారంభించారు
1) 1, 2, 3 2) 2, 3, 4
3) 1, 3, 4 4) 1, 2, 3, 4

**4. స్టేటస్ ఆఫ్ టైగర్స్-2022 ప్రకారం సరైన వాక్యం?**
ఎ. 2018 నివేదికతో పోలిస్తే పులుల సంఖ్య పెరిగింది
బి. 2014 నుంచి 2018 మధ్య పులుల సంఖ్య వృద్ధి రేటుతో పోలిస్తే 2022 నాటికి వృద్ధిరేటు తగ్గింది
సి. ఈ నివేదికను దేశంలో అటవీ ప్రాంతాలు కలిగిన 20 రాష్ట్రాల్లో నిర్వహించారు
డి. ఈ నివేదికను నరేంద్రమోదీ కర్ణాటకలో మైసూరులో విడుదల చేశారు
1) 1, 2, 3, 4 2) 2, 3, 4
3) 1, 2, 4 4) 1, 3, 4

**5. స్టేటస్ ఆఫ్ టైగర్స్-2022ను నరేంద్ర మోదీ ఏ కార్యక్రమం 50 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా విడుదల చేశారు?**
1) ప్రాజెక్ట్ ఎలిఫెంట్
2) ప్రాజెక్ట్ టైగర్ రిజర్వ్
3) ప్రాజెక్ట్ టైగర్
4) వన్యప్రాణి సంరక్షణ చట్టం

**6. స్టేటస్ ఆఫ్ టైగర్స్-2022 కోసం చేసిన వాటిలో సరైనది ?**
ఎ. అడవుల్లో 32,588 ప్రదేశాల్లో కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేశారు
బి. కెమెరా ట్రాప్‌లలో 4,70,81,881 ఫొటోలు తీసిన
సి. తీసిన మొత్తం ఫొటోల్లో 97,399 పులులు ఉన్నాయి
డి. కెమెరాకు చిక్కిన పులులు 3080
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
3) ఎ, బి, డి 4) బి, సి, డి

**7. స్టేటస్ ఆఫ్ టైగర్స్-2022 ప్రకారం సరైన వాక్యం?**
ఎ. ప్రపంచ పులుల సంఖ్యలో భారత్ 70 శాతం కలిగి ఉంది
బి. ఈ లెక్కల కోసం 20 రాష్ట్రాలను 5 రీజియన్లుగా విభజించారు
సి. వీటిని మూడు దశల్లో చేపట్టారు
1) 1, 2 2) 2, 3
3) 1, 3 4) 1, 2, 3

**8. స్టేటస్ ఆఫ్ టైగర్స్-2022 ప్రకారం కింది ఏ రాష్ట్రాల్లో పులుల సంఖ్య తగ్గిందని మునపటి స్థాయికి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని సూచించింది?**
1) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్
2) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్, ఒడిశా
3) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, పశ్చిమబెంగాల్
4) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 1 | 3. 4 | 4. 1 |
| 5. 3 | 6. 2 | 7. 4 | 8. 4 |



తాన్న రవి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187

నిపుణ
విద్య, ఉద్యోగ సమాచారం

## ఎన్‌పీసీఎల్ లో...

**న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 400
- పోస్టులు: ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ
- విభాగాలు: సివిల్, కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 30
- వెబ్‌సైట్: https://npcilcareers.co.in

## సీఎంఎస్ ఎగ్జామ్-2024

**కేంద్రంలోని వివిధ విభాగాల్లో మెడికల్ ఆఫీసర్/జీడీఎంవో పోస్టుల భర్తీకి నిర్వహించే సీఎంఎస్ ఎగ్జామ్ నోటిఫికేషన్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) విడుదల చేసింది.**

- కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ (సీఎంఎస్) ఎగ్జామినేషన్ -2024
- మొత్తం ఖాళీలు: 827
- పోస్టులు: మెడికల్ ఆఫీసర్స్, అసిస్టెంట్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్
- అర్హతలు: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 30
- వెబ్‌సైట్: https://upsc.gov.in

## సీహెచ్‌ఎస్ఎల్-2024

**కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్ (సీహెచ్‌ఎస్ఎల్)- 2024 నోటిఫికేషన్‌ను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) విడుదల చేసింది.**

- కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్ (సీహెచ్‌ఎస్ఎల్)-2024
- మొత్తం ఖాళీలు: 3712
- పోస్టులు: ఎల్‌డీసీ, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 7
- వెబ్‌సైట్: https://ssc.gov.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- సివిల్స్ గ్రూప్స్ : జనరల్ ఎస్సే, డీఎస్సీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# కాగితం పరిశ్రమకు కావాల్సిన కనీస విద్యుత్తు సామర్థ్యం?

డీఎస్సీ ప్రత్యేకం
సోషల్ స్టడీస్

### ఫిబ్రవరి 6 తరువాయి...

**121. శాసన మండలికి సంబంధించి కింది వాక్యాల్లో సరైనవి?**
ఎ. శాసన సభ సభ్యులు 1/3వ వంతు మందిని ఎన్నుకొంటారు
బి. స్థానిక సంస్థల ప్రతినిధులు 1/4వ వంతు మందిని ఎన్నుకొంటారు
సి. పట్టభద్రులు 1/12వ వంతు మందిని ఎన్నుకొంటారు
డి. గవర్నర్ 1/6వ వంతు మందిని ఎన్నుకొంటారు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) బి, సి, డి

**122. తెలంగాణ శాసన మండలికి సంబంధించి కింది వాటిని జతపరచండి.**
1. శాసన సభ్యుల ద్వారా ఎంపికయ్యేవారు ఎ. 14 మంది
2. ఉపాధ్యాయుల ద్వారా ఎంపికయ్యేవారు బి. ఆరుగురు
3. గవర్నర్‌చే నామినేట్ అయ్యేవారు సి. ముగ్గురు
1) 1-ఎ, 2-బి, 3-సి
2) 1-బి, 2-సి, 3-ఎ
3) 1-సి, 2-ఎ, 3-బి
4) 1-ఎ, 2-సి, 3-బి

**123. తహసీల్దార్ వివిధ రకాల భూ ధ్రువ పత్రాలు జారీ చేయటానికి ప్రవేశపెట్టినది?**
1) ఈసేవ 2) మీసేవ
3) ఆన్‌లైన్ సేవ 4) భూ సేవ

**124. WALTA అంటే?**
1) వేస్ట్ ల్యాండ్ అండ్ ట్రేస్ అథారిటీ
2) వాటర్ ల్యాండ్ అండ్ ట్రేస్ ప్రొటెక్షన్ అథారిటీ
3) వాటర్ ల్యాండ్ అండ్ ట్రైలర్ అథారిటీ
4)వాటర్ ల్యాండ్ అండ్ ట్రైబల్ అథారిటీ

**125. తెలంగాణ రాష్ట్రంలో గల జిల్లాలు?**
1) 21 2) 33 3) 31 4) 23

**126. తెలంగాణలో ఎరుకల తెగ వారి ప్రధాన వృత్తి?**
1) బుట్టల తయారీ
2) చెప్పుల తయారీ
3) చీరల తయారీ
4) వ్యవసాయ పనులు

**127. ఎరుకల తెగ స్త్రీలు వారసత్వంగా చేసే పని?**
1) బట్టల తయారీ
2) సోది చెప్పటం
3) బుట్టలకు రంగులు వేయటం
4) చెప్పుల తయారీ

**128. ఎరుకల భాషలో మిళితమై ఉన్న భాష?**
1) తెలుగు 2) తమిళం
3) కన్నడం 4) పైవన్నీ

**129. మగ్గం మీద నేతకు వాడే గుడ్డకు రంగు లద్దే పద్ధతి?**
1) ఇక్కత్ 2) కలంకారీ
3) ఫిలింగ్ 4) పైవన్నీ

**130. పోచంపల్లి డిజైన్‌లో కనిపించే ఛాయలెన్ని?**
1) 1 2) 2 3) 3 4) 4

**131. భారతదేశంలో మొదటి పేటెంట్ పొందిన చీర?**
1) గద్వాల 2) వెంకటగిరీ
3) చీరాల 4) పోచంపల్లి

**132. బట్టలో వార్ప్ అంటే?**
1) నిలువు దారాలు 2) అడ్డు దారాలు
3) డిజైన్ 4) రంగులు

**133. పోచంపల్లి నేత పనివారు పట్టు దారాలను నలుపు రంగు చేయటానికి వాడే రసాయనం?**
1) ఇనుప రజను, హైపో ద్రావణం
2) ఇనుప రజను, షుగర్ క్షారం
3) జింక్, వెనిగర్
4) ఇనుప రజను, ఆముదం

**134. కాగితం తయారీలో గల ఐదు దశలను సరైన క్రమంలో అమర్చండి.**
ఎ. పేపర్ కటింగ్
బి. గుజ్జును పరచటం
సి. ముక్కలు చేయటం
డి. కలప గుజ్జు తయారీ
ఇ. ఒత్తటం
1) సి, బి, ఇ, డి, ఎ
2) సి, డి, ఇ, బి, ఎ
3) సి, ఎ, బి, డి, ఎ
4) సి, డి, బి, ఇ, ఎ

**135. కాగితం తయారీకి కావాల్సిన ముడి పదార్థాలు?**
ఎ. వెదురు బి. యూకలిప్టస్
సి. సుబాబుల్ డి. పాత కాగితం
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

**136. కింది వాటిలో శాశ్వత ఉద్యోగులు పొందే సౌకర్యం?**
1) ప్రావిడెంట్ ఫండ్
2) ఈఎస్ఐ సౌకర్యం
3) వేతనంతో కూడిన సెలవు
4) పైవన్నీ

**137. కాగితం పరిశ్రమకు కావాల్సిన కనీస విద్యుత్ సామర్థ్యం?**
1) 25 మె.వా. 2) 100 మె.వా.
3) 150 మె.వా. 4) 200 మె.వా.

**138. అతి తక్కువ సౌకర్యాలు పొందే కార్మికులు?**
1) శాశ్వత ఉద్యోగులు
2) కాంట్రాక్ట్ కార్మికులు
3) దినసరి కూలీలు
4) అవుట్‌సోర్సింగ్ కార్మికులు

**139. 44వ జాతీయ రహదారి ఏ రాష్ట్రం గుండా ప్రయాణించదు?**
1) కేరళ 2) ఉత్తరప్రదేశ్
3) తెలంగాణ 4) కర్ణాటక

**140. నిజాం స్టేట్ రైల్వే రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో మొదటితరం బస్?**
1) దక్కన్ కింగ్ 2) దక్కన్ క్వీన్
3) దక్కన్ ఎక్స్‌ప్రెస్
4) గోల్కొండ క్వీన్

**141. 1981-2001 మధ్య ఆరు పెద్ద పట్టణాల్లో నివసించే జనాభా రెండింతలు పెరగగా వాహనాల సంఖ్య అదే కాలంలో?**
1) మూడు రెట్లు పెరిగాయి
2) నాలుగు రెట్లు పెరిగాయి
3) ఐదు రెట్లు పెరిగాయి
4) ఎనిమిది రెట్లు పెరిగాయి



**142. నిజాం స్టేట్ రైల్వే రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌ను స్థాపించిన సంవత్సరం?**
1) 1929 2) 1932
3) 1935 4) 1937

**143. భారతదేశంలో రైలు ద్వారా ఎన్నోవంతు ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు?**
1) 1/5వ వంతు 2) 1/4వ వంతు
3) 1/3వ వంతు 4) 2/4వ వంతు

**144. ట్రాఫిక్‌లో వాహనాలు వెళ్లటానికి సిద్ధంగా ఉండమని తెలిపే గుర్తు?**
1) ఎరుపు రంగు
2) ఆకుపచ్చ రంగు
3) ఆరెంజ్ రంగు
4) పసుపు పచ్చ రంగు

**145. ఏటా రవాణా శాఖ రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించే సమయం?**
1) ప్రతి నెలా మొదటి రోజు
2) ఏడాదిలో మూడుసార్లు ఎప్పుడైనా
3) ఏడాదిలో చివరి వారం
4) ఏడాదిలో మొదటి వారం

**146. ఏపీలో గల మొత్తం ఓడరేవుల సంఖ్య?**
1) 10 2) 12
3) 15 4) 16

**147. యూరప్‌లో వర్తకులు ఏ పద్ధతి ద్వారా వస్త్ర వ్యాపారం చేశారు?**
1) సబ్ కాంట్రాక్టింగ్ పద్ధతి
2) పుల్లర్స్ పద్ధతి
3) కాంట్రాక్టింగ్ పద్ధతి
4) నేత అమ్మకం పద్ధతి

**148. రోడ్డు రవాణాలో రవాణా ఎన్నో వంతు వ్యయాన్ని తగ్గించింది?**
1) 1/2వ వంతు 2) 1/3వ వంతు
3) 1/4వ వంతు 4) 1/5వ వంతు

**149. జార్జ్ స్టీవెన్ సన్ కనుగొన్న చలనశక్తి యంత్రం లివర్‌పూల్ నుంచి మంచి స్టార్ వరకు గంటకు 46 కి.మీ వేగంతో ఎంత దూరం ప్రయాణించింది?**
1) 62 కి.మీ 2) 64 కి.మీ
3) 66 కి.మీ 4) 68 కి.మీ

**150. కంకర రాళ్లతో రోడ్డును నిర్మించే పద్ధతిని జాన్ లేడన్ మెక్‌డమ్ ఏ సంవత్సరంలో కనుగొన్నాడు?**
1) 1830 2) 1840
3) 1850 4) 1860

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 121. 3 | 122. 4 | 123. 2 | 124. 2 |
| 125. 2 | 126. 1 | 127. 2 | 128. 4 |
| 129. 1 | 130. 3 | 131. 4 | 132. 1 |
| 133. 2 | 134. 4 | 135. 3 | 136. 4 |
| 137. 1 | 138. 3 | 139. 1 | 140. 2 |
| 141. 4 | 142. 2 | 143. 1 | 144. 3 |
| 145. 4 | 146. 3 | 147. 1 | 148. 2 |
| 149. 2 | 150. 2 | | |

**1. పంచదార మిల్లులు అధికంగా ఏ రాష్ట్రాల్లో ఉన్నాయి?**
1. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
2. మహారాష్ట్ర, కర్ణాటక
3. ఉత్తరప్రదేశ్, బీహార్
4. ఉత్తరప్రదేశ్, పంజాబ్

**2. భారతదేశంలో అల్యూమినియం శుద్ధి కర్మాగారాల సంఖ్య?**
1. ఐదు 2. ఆరు
3. ఏడు 4. ఎనిమిది

**3. జనపనార వస్తువుల ఉత్పత్తిలో ఏ దేశం మొదటి స్థానంలో ఉంది?**
1. బంగ్లాదేశ్ 2. బర్మా
3. భారత్ 4. ఇటలీ

**4. సహకార రంగంలో నిర్మించిన ఎరువుల కర్మాగారం ఎక్కడ ఉంది?**
1. గుజరాత్‌లోని హజీరా
2. మహారాష్ట్రలోని ముంబయి
3. ఢిల్లీ 4. హైదరాబాద్

**5. విదేశీ మారక ద్రవ్య ఆదాయంలో వస్త్ర పరిశ్రమ నుంచి వచ్చే ఆదాయ శాతం?**
1. 14.6 శాతం 2. 24.6 శాతం
3. 27 శాతం 4. 28 శాతం

**6. మొదటి జనపనార మిల్లు స్థాపించిన ప్రదేశం?**
1. కాన్పూర్ 2. రిష్రా
3. ముంబయి 4. ఢిల్లీ

**7. భారతదేశంలో ఎలక్ట్రానిక్స్‌కు రాజధాని?**
1. చెన్నై 2. ముంబయి
3. బెంగళూరు 4. న్యూఢిల్లీ

**8. మొదటి సిమెంట్ కర్మాగారాన్ని చెన్నైలో నిర్మించిన సంవత్సరం?**
1. 1900 2. 1902
3. 1904 4. 1906

**9. 2011-12లో భారత ప్రభుత్వ మొత్తం వ్యయం?**
1. రూ. 21 లక్షల కోట్లు
2. రూ. 23 లక్షల కోట్లు
3. రూ. 25 లక్షల కోట్లు
4. రూ. 27 లక్షల కోట్లు

**10. 2011-12లో భారత ప్రభుత్వం విద్య, సంస్కృతిపై చేసిన వ్యయ శాతం?**
1. 6 శాతం 2. 8 శాతం
3. 10 శాతం 4. 12 శాతం

**11. పార్లమెంటులో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేవారు?**
1. రాష్ట్రపతి 2. ప్రధానమంత్రి
3. ఆర్థికమంత్రి 4. ఉప ప్రధానమంత్రి

**12. స్వాతంత్ర్యానంతరం 1947-48లో మన దేశ మొదటి బడ్జెట్ మొత్తం విలువ?**
1. రూ.197 కోట్లు
2. రూ.297 కోట్లు
3. రూ.397 కోట్లు
4. రూ.497 కోట్లు

**13. కింది వాటిలో ఉత్పత్తి స్థానంలోనే విధించే పన్ను?**
1. సేవా పన్ను 2. అమ్మకపు పన్ను
3. ఎక్సైజ్ సుంకం 4. కస్టమ్స్ సుంకం

**14. టెలిఫోన్, హోటల్, ప్రథమ శ్రేణి రైలు ప్రయాణం మొదలైన వాటిపై విధించే పన్ను?**
1. అమ్మకపు పన్ను 2. వ్యాట్
3. సేవా పన్ను
4. కస్టమ్స్ సుంకం

**15. కింది వాటిలో ప్రత్యక్ష పన్ను కానిది?**
1. అమ్మకపు పన్ను
2. ఆదాయపు పన్ను
3. కార్పొరేట్ పన్ను
4. స్టాంప్ డ్యూటీ

**16. కింది ఏ ఆదాయంపై ఆదాయపు పన్ను విధించరు?**
1. వడ్డీలు, అద్దెలు
2. స్టాక్ మార్కెట్ డ్యూటీలు
3. వ్యవసాయదాయం
4. వేతనాలు

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 4 | 3. 3 | 4. 1 |
| 5. 2 | 6. 2 | 7. 3 | 8. 3 |
| 9. 2 | 10. 4 | 11. 3 | 12. 1 |
| 13. 3 | 14. 3 | 15. 1 | 16. 3 |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్